నేటి దినపత్రిక
# సూర్య
18 వ వసంతంలోకి
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
ఆదివారం | 20 ఏప్రిల్ 2025 | పేజీలు 8

మాల్యాద్రి లక్ష్మీ నరసింహస్వామిని దర్శించుకున్న

## కందుకూరు, సర్వేపల్లి ఎమ్మెల్యేలు



2 లో




# పండగలా వీపీఆర్ జన్మదిన వేడుకలు

- సాగర తీరంలో వినూత్నంగా వీపీఆర్ జన్మదిన వేడుకలు
- మైపాడు బీచ్‌లో 10 అడుగుల ఎత్తున వీపీఆర్ భారీ సైకత శిల్పం
- భారీ కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన మత్స్యకార సోదరులు
- ఎంపీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన డిప్యూటీ మేయర్
- వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో నగరవ్యాప్తంగా అన్నదాన కార్యక్రమాలు
- తరలివచ్చిన వీపీఆర్ అభిమానులు
- వీపీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన వినోద్‌రెడ్డి
- రక్తదానం చేసిన టీడీపీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు








నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని టిడిపి నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. నగరంలోని పలు ప్రాంతాల్లో అన్నదాన కార్యక్రమాలతో పాటు వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించిన ఆయన.. వేమిరెడ్డిపై తన అభిమానాన్ని చాటుకున్నారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి జన్మదినోత్సవం సముద్రాన్ని సైతం ఉర్రూతలూగించింది. ఆయన అభిమానులు ప్రత్యేక సైకత శిల్పం రూపొందించి వినూత్న రీతిలో జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ యువ నాయకులు దువ్వూరు కళ్యాణ్ రెడ్డి ఆధ్వర్యంలో ఇందుకూరుపేట మండలం మైపాడు సాగర తీరంలో నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా.. హ్యాపీ బర్త్ డే వీపీఆర్ అనే నినాదాలతో ప్రతిధ్వనించింది. సాగర కెరటాల మధ్య హ్యాపీ బర్త్ డే వీపీఆర్ సార్.. అంటూ పడవలపై నినాదాలు చేస్తూ అభిమానం చాటుకున్నారు. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో ఘనంగా నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు జరిగా యి. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు.

లోపల పేజీలో

ప్రతి ఇంటికీ రూ.2లకే


## 20 లీటర్ల మినరల్ వాటర్

మంత్రి పొంగూరు నారాయణ




2లో

## కమిషనర్ సూర్యతేజను కలిసిన ఎమ్మెల్యే కోటంరెడ్డి



నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ : నగర కార్పొరేషన్ కమిషనర్ సూర్య తేజ బదిలీ అయిన సందర్భంగా.. కమిషనర్ క్యాంప్ కార్యాలయంలో వారిని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సం దర్భంగా కమిషనర్ సూర్యతేజని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి శాలువా కప్పి, బొకే ఇచ్చి సత్కరించారు.




## గత ప్రభుత్వానిది చెత్త పాలన

- మంత్రి నారాయణ
- 5 వేల మందితో భారీ ర్యాలీ
- నినాదాలతో హోరెత్తిన సింహపురి

స్వచ్ఛమైన మనసుతో స్వచ్ఛమైన పాలన అందించేందుకు కూటమి ప్రభుత్వం నిరంతరం శ్రమిస్తున్నదని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ అన్నారు.

లోపల పేజీలో

# ప్రతి ఇంటికీ రూ.2లకే 20 లీటర్ల మినరల్ వాటర్

### మంత్రి పొంగూరు నారాయణ



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నగరంలో ప్రతి ఇంటికి 2 రూపాయలకే 20 లీటర్ల మినరల్ వాటర్‌ను డిస్పెన్సింగ్ యూనిట్ల ద్వారా అందిస్తామని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ వెల్లడించారు. శనివారం సాయంత్రం ఆయన 48వ డివిజన్లో సుజల సురక్షిత తాగు నీటి పథకంలో భాగంగా ఒక మదర్ ప్లాంట్‌ను, డిస్పెన్సివ్ యూనిట్‌ను ప్రారంభించారు. అనంతరం మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడుతూ.. నెల్లూరు సిటీ రూరల్ నియోజకవర్గాల్లో ఉన్న ప్రతి పేదవాడికి 2 రూపాయలకే మినరల్ వాటర్ అందించడానికి చర్యలు చేపట్టామన్నారు. పేదల కోసం 2018లోనే ఎన్టీఆర్ సుజల స్రవంతికి శ్రీకారం చుట్టామన్నారు. నగరంలో 6 మదర్ ప్లాంట్లు, 120 చిన్నప్లాంట్లు 2018లో మంజూరు చేశామని, వాటికి రూ.2 కోట్ల 70 లక్షల ఖర్చు చేశామన్నారు. మరో 4 కోట్ల 50 లక్షలు ఖర్చు చేస్తే పూర్తి అయ్యేవన్నారు. నగరంలో 15 వేల కుటుంబాలకు 135 లీటర్ల శుద్ధమైన తాగునీరు అందేదన్నారు. అయితే గత ప్రభుత్వం తమ ప్రభుత్వం మీద కోపంతో వాటిని నిలిపి వేసిందన్నారు. ఈరోజు ఒక మదర్ ప్లాంట్ ప్రారంభించామని, మరోవారంలో ఇంకో మదర్ ప్లాంట్, రాబోయే నెలలో మూడో మదర్ ప్లాంట్ ప్రారంభిస్తామన్నారు. అనుబంధంగా మినీప్లాంట్‌లు ఏర్పాటు చేసి ప్రారంభిస్తామన్నారు. డిమాండ్ ఉంటే అదనంగా మరికొన్ని ప్లాంట్ ఏర్పాటు చేస్తామన్నారు. మున్సిపాలిటీల్లో ప్రజల నుండి వసూలు చేసే పన్నులను ఆయా మున్సిపాలిటీలో వినియోగించుకునే విధంగా ముఖ్యమంత్రి ఆదేశాలు ఇచ్చారన్నారు. ఆ నిధులతో తాగునీరు, లైట్లు, డ్రైన్లు, కమ్యూనిటీ హాల్స్ తదితర నిర్మాణాలకు వినియోగిస్తామన్నారు. 2014-19 మధ్య మా ప్రభుత్వం ప్రారంభించిన వాటిని గత ప్రభుత్వం నిలిపివేసిందని వాటీలో కొన్ని తిరిగి పునః ప్రారంభిస్తామన్నారు. గత ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేసిందని.. ఓ ప్రణాళిక లేకుండా ఖర్చు చేసి, నిధులు దారి మళ్ళించిందని, 10 లక్షల కోట్ల అప్పులు మిగిల్చిందని మంత్రి సందర్భంగా పేర్కొన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్లు రూప్ కుమార్ యాదవ్, తహసీన్, ఇన్చార్జి కమిషనర్ నందన్, పబ్లిక్ హెల్త్ ఎస్ఈ మోహన్, నగరపాలక సంస్థ ఎస్ఈ రామ్మోహనరావు, ఈఈ జానీ, స్థానిక కార్పొరేటర్, స్థానిక నాయకులు ,నగరపాలక సంస్థ అధికారులు పాల్గొన్నారు.

# అభివృద్ధి ప్రధాతకు వినూత్న రీతిలో జన్మదిన శుభాకాంక్షలు

### మైపాడు బీచ్‌లో 10 అడుగుల ఎత్తున వీపీఆర్ భారీ సైకత శిల్పం
### భారీ కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన మత్స్యకార సోదరులు

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి జన్మదినోత్సవం సముద్రాన్ని సైతం ఉర్రూతలూగించింది. ఆయన అభిమానులు ప్రత్యేక సైకత శిల్పం రూపొందించి వినూత్న రీతిలో జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. టీడీపీ నాయకులు దువ్వూరు కళ్యాణ్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో ఐదు మండలాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ప్రత్యేకంగా రూపొందించిన పది అడుగుల ఎత్తైన సైకత శిల్పం చూపరులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ సరికొత్త శిల్పంలో వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి చిత్రంతోపాటు.. ఆయన పేద ప్రజల కోసం చేసిన సేవా కార్యక్రమాల చిత్రాలను అందులో ప్రతిబింబించారు. వీపీఆర్ విద్య, వీపీఆర్ వైద్యం, దివ్యాంగులకు ట్రై సైకిల్స్, వీపీఆర్ అమృతధార వాటర్ ప్లాంట్ల చిత్రాలను ప్రత్యేకంగా పొందుపరిచారు. ఈ సందర్భంగా భారీ కేకును కట్ చేసిన మత్స్యకార సోదరులు ఎంపీ వేమిరెడ్డికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సేవా కార్యక్రమాలతో ఈ ప్రాంతం పునీతమైందన్నారు. మైపాడు బీచ్ అభివృద్ధి దగ్గర




నుంచి దేవాలయాల పునరుద్ధరణ వరకు అనేక కార్యక్రమాలు నిర్వహించారని, అందుకు కృతజ్ఞతగా మత్స్యకార సోదరులందరూ ఎంత వైభవంగా వీపీఆర్ జన్మదిన వేడుకలు నిర్వ హించారన్నారు. కార్యక్రమంలో నేతలు దువ్వూరు కళ్యాణ్ రెడ్డి, కోడూరు కమలాకర్‌రెడ్డి, బెజవాడ వంశీ రెడ్డి, కార్యకర్తలు, మత్స్యకారులు పాల్గొన్నారు.

# ఎంపీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన డిప్యూటీ మేయర్



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగర కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని నెల్లూరు నుండి తిరుపతికి భారీ కాన్వాయ్‌తో ర్యాలీగా వెళ్లి తిరుపతిలోని తాజ్ హోటల్‌లో ఉన్న నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని కలిసి భారీ గజమాలతో సత్కరించి, కేకు కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నెల్లూరు నగర డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్‌తో పాటు టీడీపీ సీనియర్ నాయకులు దార్ల వెంకటేశ్వర్లు, కలికి శ్రీధర్ రెడ్డి, నిశ్చల్‌కుమార్‌రెడ్డి, డిప్యూటీ మేయర్ తహసీన్ ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రూప్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ.. ఆ కలియుగ దైవం వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని వచ్చిన తర్వాత నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశామన్నారు. మాలాంటి యువకులకు ఒక ఆశాదీపంగా ఉన్న వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో, ఆ కలియుగ దైవం వెంకటేశ్వరస్వామి ఆశీస్సులు ఉండాలని కోరుకున్నారు. మాలాంటి వారి జీవితాల్లో వెలుగులు నింపే వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి నిండు నూరేళ్లు జీవించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు దేవరకొండ సుజాత అశోక్, అస్మమైనుద్దీన్, గోగుల నాగరాజు, నాయకులు వడ్లమూడి చంద్ర, అల్లంపాటి జనార్దన్ రెడ్డి, మైనార్టీ నాయకులు హాజీ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సాగరతీరంలో విన్నూత్నంగా వీపీఆర్ జన్మదిన వేడుకలు

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** టీడీపీ యువ నాయకులు దువ్వూరు కళ్యాణ్ రెడ్డి ఆధ్వర్యంలో ఇందుకూరుపేట మండలం మైపాడు సాగరతీరంలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. మత్స్యకారు లు సాగర కెరటాల మధ్య హ్యాపీ బర్త్ డే వీపీఆర్ సార్.. అంటూ పడవలపై నినాదాలు చేస్తూ తమ అభిమానం చాటుకున్నారు. ఈ సందర్భంగా మత్స్య కారులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని మనసున్న మాహారాజుగా కీర్తించారు. వీపీఆర్ అంటేనే విజయానికి సంకేతమని, ఆయన ఎక్కడుంటే అక్కడ విజయం ఉంటుందన్నారు. సేవకు మారు పేరైన ఎంపీ వేమిరెడ్డికి గంగమ్మ ఆశీస్సులతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. పార్లమెంటులో మత్స్యకారుల సమస్యలను ప్రస్తావించి మత్స్యకారుల సంక్షేమానికి కృషి చేస్తున్న ఆయన సేవలను కొనియాడారు.

తమ కులదైవం గంగమ్మ దీవెనలతో వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి భవిషత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిష్టించాలని ఆశీర్వచనాలు అందజేశారు.

# మాల్యాద్రి లక్ష్మీ నరసింహస్వామిని దర్శించుకున్న కందుకూరు, సర్వేపల్లి ఎమ్మెల్యేలు

### భక్తులు అందుతున్న వసతులపై అధికారులతో సమీక్ష..



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** వలేటివారిపాలెం మండలం మాలకొండ గ్రామంలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామిని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి శనివారం దర్శించుకున్నారు. ముందుగా ఆలయ వేద పండితులు, అధికారులు ఇంటూరి నాగేశ్వరరావు, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిలకు స్వాగతం పలికారు. అనంతరం స్వామివారిని దర్శించుకున్న ఇంటూరి నాగేశ్వరరావు, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిలకు వేద పండితులు తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ ఈవో సాగర్ బాబు, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, పార్టీ నాయకులు కాకుమాని హర్ష, ప్రగడ శ్రీనివాసులు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# రక్తదానం చేసిన వినోద్‌రెడ్డి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి జన్మదినం సందర్భంగా వీపీఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన మెగా రక్తదాన శిబిరంలో టీడీపీ నాయకులు కేతంరెడ్డి వినోద్‌రెడ్డి, జనసేన నాయకులు గుడి హరిరెడ్డి రక్తదానం చేశారు. కేతంరెడ్డి వినోద్‌రెడ్డి తన సొంత నిధులతో చేపట్టిన అన్నదాన కార్యక్రమాల అనంతరం కన్వెన్షన్ సెంటర్‌కు చేరుకున్న అనంతరం రక్తదానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. జిల్లా అభివృద్ధిని కాంక్షించే వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి జన్మదినం రోజు రక్తదానం చేయడం సంతోషంగా ఉందన్నారు. అనేక సేవా కార్యక్రమాల తోపాటు పేదల సంక్షేమానికి కృషి చేస్తున్న ఎంపీ వేమిరెడ్డి.. మరిన్ని పుట్టిన రోజులు జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఆ దేవదేవుడి ఆశీసులు నిండుగా ఉండాలని, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించేలా శక్తిని ప్రసాదించాలని ఆకాంక్షించారు.

# రక్తదానం గొప్ప పుణ్యకార్యం

### ఛైర్‌పర్సన్ మోర్ల సుప్రజ మురళి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** మనసేవే మాధవ సేవ అన్న నినాదాన్ని నిజం చేస్తూ సామాజిక, ధార్మిక సేవ చేస్తున్న ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి జన్మదినం సందర్భంగా వేలాది మందితో రక్తదాన శిబిరం చాలా సంతోషంగా ఉందని బుచ్చి మున్సిపల్ ఛైర్ పర్సన్ మోర్ల సుప్రజ మురళి అన్నారు. నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి జన్మదినం సందర్భంగా నెల్లూరు నగర శివార్లలోని విపిఆర్ కన్వెన్షన్‌లో నిర్వహిస్తున్న రక్తదాన శిబిరాన్ని ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఛైర్‌పర్సన్ మోర్ల సుప్రజ మురళి ఆధ్వర్యలో బుచ్చిరెడ్డిపాళెం పట్టాణానికి చెందిన దాదాపు 200 మంది రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఛైర్‌పర్సన్ మోర్ల సుప్రజ మురళి మాట్లాడుతూ.. రక్తదానం ప్రాణదానంతో సమానమన్నారు. వీపీ ఆర్ జన్మదినం సందర్భంగా ఆమె రక్తదాతలను అభినందించారు.

# మీకు ఏ అవసరం వచ్చిన ఎప్పుడూ అందుబాటులో ఉంటా..

### జనసేన సీనియర్ నేత నూనె మల్లికార్జున యాదవ్



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం అన్ని విధాల చెవిటి మూగ వారికి జనసేన పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని ఆ పార్టీ సీనియర్ నేత నూనె మల్లికార్జున యాదవ్ హామీ ఇచ్చారు. శనివారం నెల్లూరు నగరంలోని టౌన్ చెవిటి మూగ అసోసియేషన్ 35వ వార్షికోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన నూనె మల్లికార్జున యాదవ్ మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మానసిక శారీరక వికలాంగులకు చెవిటి మూగ ఉన్నవారికి పెన్షన్లను గతం కంటే ఎక్కువగా పెంచిస్తున్న విషయాన్ని ఆయన తెలియజేశారు. అదేవిధంగా వీరి సంక్షేమానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తో పాటు టీడ్కో చైర్మన్ వేముల పాటి అజయ్ కుమార్‌లు పెద్ద పిట వేస్తున్నారని అన్నారు. ఎవరికి ఏ అవసరం వచ్చినా జనసేన పార్టీ కార్యాలయం తలుపులు 24 గంటలు తెరిచి ఉంటాయని తాను ఎప్పుడూ టౌన్ లోనే ఉంటానని ఎవరికి అవసరమైన తనకు ఫోన్ చేయవచ్చునని తన ఫోన్ నెంబర్. 9347240970 అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున చెవిటి మూగ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# భారతదేశ లౌకిక రాజ్యాంగ స్ఫూర్తికి వక్ఫ్ చట్ట సవరణ విరుద్ధం




**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** లౌకిక రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో శనివారం ఉదయం స్థానిక అపోలో హాస్పిటల్ ఎదురుగానున్న డాక్టర్ జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రం మినీ హాల్లో వివిధ రాజకీయ పక్షాలు ప్రజా సంఘాలు ప్రముఖులతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రమణ్యం, సిపిఎం నెల్లూరు జిల్లా కార్యదర్శి మూలం రమేష్, కాంగ్రెస్ పార్టీ నెల్లూరు సిటీ అధ్యక్షుడు నారపరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నెల్లూరు జిల్లా కార్యదర్శి సాగర్, సిపిఐ నెల్లూరు జిల్లా సీనియర్ నాయకులు వి.రామరాజు తదితరులు మాట్లాడారు. సమావేశానికి సిపిఎం నెల్లూరు జిల్లా నాయకులు మాదాల వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఈ సవరణ ద్వారా బిజెపి ప్రభుత్వం ప్రజలను చీల్చుడానికి ఉద్దేశించిన తన హిందూత్వ ఎజెండాను ముందుకు తెస్తోందని అన్నారు. ముస్లింలు విచ్చలవిడిగా భూములను ఆక్రమించుకోవడానికి గత చట్టాన్ని ఉపయోగించుకున్నారంటూ పదే పదే చెబుతోందని, వక్స్ ఆస్తుల నిర్వహణ నుండి ముస్లిమేతరులను నిషేధించాలని ఇస్లామిక్ ఆదేశాలు వున్నప్పటికీ సవరించిన చట్టం ముస్లిమేతరులను వక్స్ బోర్డుల్లో చేర్చిందని అన్నారు. ఇది, మతాన్ని ఆచరించుకునేందుకు ముస్లింలకు గల రాజ్యాంగ హక్కుపై దాడి చేయడమేనని అన్నారు. మసీదులు తదితరాల నిర్మాణానికి అనేకమంది ముస్లిం యేతరులు కూడా సేవలందించారని, సవరించిన చట్టం కింద ఇక ఈ సోదర భావం, సౌభ్రాతృత్వం ప్రదర్శించడం సాధ్యం కాదని అన్నారు. వక్స్ ఆస్తులను నిర్ధారించే అధికారాన్ని సర్వే కమిషనర్ నుండి ప్రభుత్వం నియమించిన రెవిన్యూ అధికారులకు బదిలీ చేయడం ద్వారా ఆరాధనా స్థలాలు, విద్యా సంస్థలు, ఆరోగ్య సంరక్షణ కేంద్రాలు, వృత్తివిద్యా కేంద్రాలను స్వాధీనం చేసుకోవాలన్నది ప్రభుత్వ లక్ష్యంగా వుందని అన్నారు.తద్వారా వక్ఫ్ ఆస్తులపై పట్టును కేంద్ర ప్రభుత్వం మరింత పెంచుకోనుంది. దీర్ఘకాల వినియోగం ద్వారా చారిత్రకంగా వక్ఫ్ ఆస్తులుగా భావిస్తున్న వాటిని రిజిస్ట్రేషన్ చేయాలన్న కొత్త ఆదేశం వాటిని జప్తు చేయాలనే ప్రభుత్వ రహస్య ఎజెండాను బట్టబయలు చేస్తోందని అన్నారు వక్ఫ్ ట్రిబ్యునల్కు గల అధికారాలను రద్దు చేయడం ద్వారా వక్ఫ్ బోర్డు తాను సేవలందించే కమ్యూనిటీకి దూరమైపోతుందని అన్నారు. ఈ సవరణల ద్వారా, ముస్లింల హక్కులను రద్దు చేయాలన్న తన ఎజెండాను కేంద్ర ప్రభుత్వం ముందుకు తీసుకెళ్తుందని, పౌరసత్వ సవరణ చట్టం (సిఎఎ) ప్రత్యేక ఉద్దేశ్యాన్ని ఇది ప్రతిబింబిస్తోందని, దేశ లౌకిక, ప్రజాతంత్ర కూర్పును పరిరక్షించేందుకు లౌకికవాదులు, ప్రజాస్వామ్య భావజాలం కలిగిన పౌరులందరూ ఈ విచ్ఛిన్నకరమైన వక్ఫ్ సవరణ చట్టాన్ని ఉపసంహరించాలని డిమాండ్ చేసేందుకు ఒక్క తాటిపైకి కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం, సిపిఐ, సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజా సంఘాల, ఉద్యోగ, ఉపాధ్యాయ, న్యాయవాదుల సంఘాల నాయకులు, ప్రముఖులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం

**సైదాపురం, మేజర్‌న్యూస్ :** సైదాపురం మండల కేంద్రంలోని వెలుగు ఆఫీసు నందు శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఈ వ్యర్థాలు లేదా ఎలక్ట్రానిక్ వ్యర్థాలను విస్మరించబడిన విద్యుకి, ఎలక్ట్రానిక్ పరికరాలను సేకరించి వాటిని సరి అయిన పద్ధతిలో వదిలించుకోవడానికి చేయవలసి ఉన్నది ఎలక్ట్రానిక్ వ్యర్థాలను ప్లాస్టిక్ కూడిన వ్యర్థాలను సరైన పద్ధతిలో కాకుండా ఎక్కడంటే అక్కడ పడేయడం వలన పర్యావరణం పై ప్రభావం పడుతుంది. దీనివలన నేల కాలుష్యం, వాయు కాలుష్యం, నీటి కాలుష్యం, వాతావరణంపై మార్పు జరుగుతుంది. ఈ కాలుష్యాలను అరికట్టడానికి శనివారం సైదాపురం మండల సమైక్య కార్యాలయం నందు, గ్రామస్థాయి ప్రతి ఒక్క పంచాయతీ పరిధిలో కూడా ఎలక్ట్రానిక్ వ్యర్థాలను స్వీకరించడం.. అలాగే ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించి వాటిని సరైన పద్ధతిలో వదిలించుకోవడం.. అలాగే ఎలక్ట్రానిక్ వ్యర్థాల వలన కలిగే నష్టాలు ప్లాస్టిక్ వ్యర్థాలు వల్ల కలిగే అనర్థాలు గురించి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందని మండల సమైక్య కార్యాలయం ఏపిఎం చంద్రశేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సమైక్య ప్రతినిధులు రత్నమ్మ, సిసి నరసింహ, శ్రీదేవి, జయంతి, సుమతి, జయమ్మ, నారాయణ, బక్కయ్య, అలాగే గ్రామస్థాయిలో ఈఓఏలు ఇది తరులు పాల్గొన్నారు.



## పోలీస్ స్టేషన్‌లో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్ఐ వీర ప్రతాప్ ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వ ఆదేశాల మేరకు శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈ వేస్ట్ మెటీరియల్ ని రీసైకిల్ కేంద్రానికి పంపడం ప్రధాన ఉద్దేశం. నివాస గృహాలలో కార్యాలయాలలో పాడైపోయిన ఎలక్ట్రిక్ వస్తువులు వాటిని సేకరించి రీసైక్లింగ్ సెంటర్‌కు పంపే విధంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు అందులో భాగంగా పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాలు శుభ్రం చేయడం జరిగింది. పగిలిపోయిన పాడైపోయిన ఎలక్ట్రిక్ వస్తువులను పోగుచేసి స్టాక్ పాయింట్‌కు అందజేస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ విధంగా సేకరించినట్లయితే వాతావరణం కలుషితం కాకుండా ఆరోగ్యవంతంగా ఉంటుందని ఎస్ఐ వీర ప్రతాప్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ జయరాజు కానిస్టేబులు జి రమణయ్య మస్తాన్ రాజశేఖర్ శ్రీను రోషి రెడ్డి సుధాకర్ విల్సన్ తదితరులు ఉన్నారు.

## చక్రపాణిని అభినందించిన మాలకొండ రెడ్డి



**కావలి, మేజర్‌న్యూస్ :** ఇటీవల బార్ అసోసియేషన్ ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికైన న్యాయవాదుల సంఘ అధ్యక్షులు చక్రపాణి బార్ అసోసియేషన్ ఛాంబర్‌లో శనివారం లోకదాల సభ్యులు ఎం.మాలకొండరెడ్డి ఘనంగా సత్కరించి అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. న్యాయవాద వృత్తిలో న్యాయ సేవలో అందిస్తున్న చక్రపాణి న్యాయవాద వ్యవస్థకు వన్నె తేవాలని తెలిపారు. ప్రజలకు న్యాయ సేవలు అందిస్తూ, వృత్తిలో రాణిస్తున్న చక్రపాణి జీవితంలో ముందుకు ఎదగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జయంబు కనకయ్య, మధు తదితరులు ఉన్నారు.

## బుచ్చిలో మెగా రక్తదాన శిబిరం



**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** రక్తదానం మానవత్వాన్ని ప్రతిబింబించే గొప్ప పుణ్యకార్యం- ఛైర్ పర్సన్ మోర్ల సుప్రజ మురళి మనసేవే మాధవ సేవ అన్న నినాదాన్ని నిజం చేస్తూ సామాజిక, ధార్మిక సేవ చేస్తున్న ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి జన్మదినం సందర్భంగా వేలాది మందితో రక్తదాన శిబిరం చాలాసంతోషంగా వుందన్నారు. బుచ్చి మున్సిపల్ ఛైర్ పర్సన్ మోర్ల సుప్రజ మురళి. నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి జన్మదినం సందర్భంగా నెల్లూరు నగర శివార్లలోని విపిఆర్ కన్వెన్షన్‌లో నిర్వహిస్తున్న రక్తదాన శిబిరాన్ని ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఛైర్ పర్సన్ మోర్ల సుప్రజ మురళి ఆధ్వర్యలో బుచ్చిరెడ్డి పాళెం పట్టాణానికి చెందిన దాదాపు 200 మంది రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఛైర్ పర్సన్ మాట్లాడుతూ.. రక్తదానం ప్రాణదానంతో సమానమన్నారు. విపిఆర్ జన్మదినం సందర్భంగా ఆమె రక్తదాతలను అభినందించారు.

## వెంకటాచలంలో స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణాంధ్రప్రదేశ్'



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల మేరకు 'స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్రప్రదేశ్' కార్యక్రమం కింద వెంకటాచలం మండల పోలీస్ స్టేషన్ ఆవరణలో శనివారం ఉదయం పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ సుబ్బారావు, ఎస్ఐలు, ఏఎస్ఐలు, కానిస్టేబుళ్లు సహా పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా సీఐ సుబ్బారావు మాట్లాడుతూ.. ప్రతి నెల మూడో తేదీన పోలీస్ స్టేషన్ సిబ్బందితో కలిసి ఈ శుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. 'మన పరిసరాలను పరిశుభ్రంగా, పచ్చదనంతో ఉంచినప్పుడే ఆరోగ్యవంతులుగా జీవించగలం. ఆరోగ్యమే మహాభాగ్యం. అనారోగ్యానికి ప్రధాన కారణం అపరిశుభ్రతే,' అని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమం ద్వారా పరిశుభ్రతపై పోలీస్ సిబ్బంది చైతన్యం కలిగి, సామాజిక బాధ్యతను నిర్వర్తిస్తున్నారని స్థానికులు అభినందించారు.

NELLORE నెల్లూరు ఆదివారం • 20 ఏప్రిల్ 2025 • సూర్య 05

# పండగలా వీపీఆర్ జన్మదిన వేడుకలు

## సేవా కార్యక్రమాలకు మారుపేరు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి

▸ పదిమందికి మేలు చేసే వ్యక్తి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి




**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో ఘనంగా నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించారు. అనంతరం పేద మహిళలకు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ.. సేవా కార్యక్రమాలకు, ధార్మిక కార్యక్రమాలకు మారుపేరు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అని తెలియజేశారు. అలాగే పదిమందికి మేలు చేసే వ్యక్తి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అని కొనియాడారు. ముఖ్యంగా నెల్లూరు రూరల్ నియోజకవర్గానికి సంబంధించి బుజబుజ నెల్లూరు, కనుపర్తిపాడు ఫ్లైఓవర్లు మంజూరు విషయంలో వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి నాకు అందించిన సహకారం మరువలేనిది తెలియజేశారు. అలాగే అతి త్వరలోనే నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో దివ్యాంగులకు బ్యాటరీ సైకిళ్లను వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ముందు చేయబోతున్నారని పేర్కొన్నారు. అదేవిధంగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పది కాలాలపాటు చల్లగా ఉండాలని ప్రజలకు మేలు చేసే కార్యక్రమాలు చేసేందుకు వీపీఆర్‌కి ఆ భగవంతుడు ఆశీస్సులు ఉండాలని కోరుకుంటున్నానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నియోజకవర్గ స్థాయి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు నియోజకవర్గ పరిధిలోని ఏఎస్ పేట మండలం వేల్పులగుంట గ్రామంలో నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ మాజీ తెలుగు యువత అధ్యక్షులు ఏలూరి మాల్యాద్రి నాయుడు ఆధ్వర్యంలో గ్రామస్తుల నడుమ కేక్ కట్ చేసి, పిల్లలకు మిఠాయిలు పంచి పెట్టడం జరిగింది. ఈ సందర్భంగా మాలాద్రి నాయుడు మాట్లాడుతూ.. వేల్పులగుంట గ్రామానికి అడిగిన వెంటనే వాటర్ ప్లాంట్ ను వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మంజూరు చేయడం జరిగిందని, ఒక్క ఈ గ్రామంలోనే కాకుండా జిల్లాలోని నలుమూలల పేద ప్రజలకు ఆయన చేసినటువంటి సేవా, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు విరివిగా ఉన్నాయని, తెలిపారు ఇటీవల ఆత్మకూరునియోజకవర్గం పరిధిలోసుమారు 60 లక్షలకు పైగా ఖరీదు చేసే బ్యాటరీ ట్రై సైకిళ్లు పంపిణీ చేయడం జరిగిందని ఈ సందర్భంగా ఆయన వ్యాఖ్యానించారు. అలాంటి మహానుభావులు మరిన్ని పుట్టినరోజులు జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జనార్ధన్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.











































# రాజ్యాంగ విరుద్ధమైన వక్ఫ్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలి

**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో స్థానిక ఉదయగిరి బ్రిడ్జి సెంటర్లో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా వామపక్ష నాయకులు సిపిఎం నాయకులు పసుపులేటి పెంచలయ్య, సిపిఐ నాయకులు బలిజేపల్లి వెంకటేశ్వర్లు, పీడీఎస్‌యు రాష్ట్ర మాజీ నాయకులు కరవధి భాస్కర్, సిపిఐ ఎంఎల్ నాయకులు యల్. లక్ష్మారెడ్డి, ఆర్.ఎస్.పి జిల్లా కార్యదర్శి గోసాల రవికాంత్, తదితరులు మాట్లాడుతూ.. రాజ్యాంగ విరుద్ధమైన వక్ఫ్ బోర్డు సవరణ చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేసారు. వక్ఫ్ బోర్డును నిర్వీర్యం చేయడానికి, ముస్లిం ఆస్తులను బడా కార్పొరేట్ సంస్థలకు ధారాదతం చేయడానికి వక్ఫ్‌బోర్డు సవరణ చట్టం తెచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. తాజా చట్టంలో వక్ఫ్ బోర్డు లో ముస్లిమేతరలను నియమించడం వారి భూములకు రక్షణ లేకుండా చేయడమేనని అన్నారు. అంతేకాక వారి ఆస్తులను దూరక్రమణ చేయడం ఈ చట్టం యొక్క ఉదేశ్యం అని అన్నారు. దశాబ్దాల క్రితం ముస్లింలు ఇచ్చిన భూములు, ఆస్తులు కు ఇప్పుడు డాక్యూమెంట్స్ అడగడం అసమంజసం. ఇతర ధార్మిక సంస్థల లో ఇతర మతాల వారి కి ప్రవేశం లేనప్పుడు ముస్లిం బోర్డుల్లో మాత్రం ఇతర మతస్తులు ను ఎందుకు చేర్చాలని అన్నారు. వక్ఫ్ సవరణ చట్టంకు మద్దతుగా చంద్రబాబు ఓటు




వేసి ముస్లిం ల గొంతు కోసాడని అన్నారు. ఈ చట్టం రద్దు కోసం రాష్ట్రం లోను, దేశంలోనూ పెద్ద ఆందోళన చేస్తుంటే చంద్రబాబు ప్రభుత్వం వక్ఫ్ భూములను 99 ఏళ్లకు లీజుకు ఇవ్వడం అన్యాయమని అన్నారు. ఇప్పటి కైనా ముస్లింలు పోరాటంలోకి రావాలని పిలుపునిచ్చారు. వక్ఫ్ సవరణ చట్టం రద్దు అయ్యేంత వరకు వామపక్షాలు పోరాడుతాయని అన్నారు. ఈ పోరాటానికి ముస్లింలు, ప్రజాస్వామిక వాదులు, మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, దర్గాబాబు, బోసు, ఎల్.శ్యామల, కృష్ణా మోహన్, బి.కృష్ణయ్య, నర్సింహులు తదితరులు ఉన్నారు.

# సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలను జయప్రదం చేయండి



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలను ఆదివారం ఉదయం మండల కేంద్రమైన ఏఎస్ పేటలో నిర్వహిస్తున్నట్లు మండల టిడిపి నాయకులు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సూచనల మేరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆదివారం ఉదయం 9 గంటలకు ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఏఎస్పేటలోని శ్రీ హాజరత్ ఖాజా నాయబ్ రసూల్ వారి దర్గాలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఏఎస్పేట బస్టాండ్ సెంటర్లో భారీ కేకును కట్ చేయనున్నట్లు టిడిపి మండల నాయకులు పేర్కొన్నారు. కావున మండలంలోని టిడిపి నాయకులు కార్యకర్తలు, అభిమానులు ప్రతి ఒక్కరు పాల్గొని నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను విజయవంతం చేయాలని వారు కోరారు. అనంతరం రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ఆత్మకూరులో జరిగే కార్యక్రమానికి ఏఎస్పేట మండలంలోని నాయకులు కార్యకర్తలు, అభిమానులు భారీ ర్యాలీతో తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ అబ్బూరి రమేష్ నాయుడు రాజవోలు సొసైటీ మాజీ అధ్యక్షులు కాటంరెడ్డి నరసింహారెడ్డి మండల సీనియర్ నాయకులు ఏలూరి మాలాద్రి నాయుడు నంది వివేకానందారెడ్డి పులిమి సుధాకర్ రెడ్డి అల్లంపాటి మాధవరెడ్డి షేక్ జిలాని భాష జనార్దన్ రెడ్డి సుబ్బారెడ్డి పైడి శ్రీనివాసులు లక్ష్మీనరసయ్య వివిధ గ్రామాలకు చెందిన సర్పంచులు నాయకులు ఎంపీటీసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# డీఎంఅండ్ హెచ్ఓ కార్యాలయంలో స్వర్ణాంధ్ర కార్యక్రమం

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో ప్రభుత్వ ఆదేశాలు మేరకు ప్రతి నెల 3వ శనివారం స్వచ్ఛ దివస్‌లో భాగంగా 'స్వర్ణాంధ్ర - స్వచ్ఛఆంధ్ర' కార్యక్రమంను డిఎం అండ్ హెచ్ఓ వి.సుజాత ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా తొలుత స్వచ్ఛఆంధ్ర ప్రతిజ్ఞ చేసి, అనంతరం కార్యాలయంలోని ప్రతి విభాగంలోని ఈ-వేస్ట్‌ను సేకరించారు. ఈ వేస్ట్ స్క్రాప్‌ను సంబంధిత శాఖ వారి ద్వారా తరలించుటకు తగు చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. తదుపరి కార్యాలయం అధికారులు, సిబ్బంది అందరూ కార్యాలయం గదులు, ఆవరణలో పరిసరాల పరిశుభ్రత పాటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. జిల్లాలోని ప్రతి ఆరోగ్య కేంద్రాల పరిధిలో స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా ఏప్రియల్ నెల థీమ్ ఈ- వేస్ట్'ను ఎలా సురక్షితంగా తొలగించుకోవాలో ప్రజలకు అవగాహన కల్పించాలని, ఈ-వేస్ట్ వలన వ్యక్తిగత ఆరోగ్యం, పర్యావరణానికి కలిగే దుష్ప్రభావాల గురించి తెలియజేయాలని కోరారు. జిల్లాలోని ప్రతి ఆరోగ్య కేంద్రాలలో ఉన్న ఈ వేస్ట్‌కు సంబంధించిన వస్తువులను సేకరించి సంబందిత స్థానిక



సంస్థలు/పంచాయతీ వారికి అప్పగించాలని వైద్య ఆరోగ్య సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఐఓఏ ఉమామహేశ్వరి, డిపిఎంఓ రమేష్, ఎన్‌సిడిపిఓ యశ్వంత్, డిఎస్ఓ బాస్కర్, హెచ్ డబల్యూ సి వైద్యాధికారి బ్రంహేశ్వర్ నాయుడు, డిపి హెచ్ ఎన్ ఓ మంజుల, ఎస్ఇ బాలాజి, ఏఓ నిశాంత్ రెడ్డి, వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# తహసిల్దార్ కార్యాలయంలో స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణాంధ్రప్రదేశ్



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు స్వచ్ఛంద- ఆంధ్రప్రదేశ్ అనే నినాదంతో కావలి పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయంలో శనివారం సాయంకాలం తహసిల్దార్, క్రింద సిబ్బందితో కలిసి కార్యాలయ ఆవరణాన్ని శుభ్రపరచుకున్నారు. అలాగే ప్రతి నెల మూడో తేదీ ఈ కార్యక్రమాన్ని సిబ్బందితో కలిసి నిర్వహిస్తామని తెలిపారు. అలాగే పరిసరాల పరిశుభ్రతను మనం క్లీన్ అండ్ గ్రీన్ గా ఉంచుకున్నప్పుడే మనం ఆరోగ్యవంతులుగా ఉంటామని ఆరోగ్యమే మహాభాగ్యం ఈ అనారోగ్యానికి కారణాలు అపరిశుభ్రతని తాసిల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దారి కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దారులు, ఆర్ఐలు, వీఆర్వోలు సిబ్బంది పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** అగ్ని ప్రమాదాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని అగ్నిమాపక శాఖ ఇన్‌చార్జ్ ఫైర్ అధికారి అశోక్ కుమార్ పేర్కొన్నారు అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా శనివారం పట్టణంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో అగ్ని ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రత్యక్షంగా చేసి చూపించడంతోపాటు కరపత్రాలను పంపిణీ చేసి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు ప్రశాంత్ కుమార్ అనిస్ సల్మా వైద్య ఆరోగ్య అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ ర్యాలీ




**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** స్వర్ణాంధ్ర 2047 సంకల్పంలో భాగంగా శనివారం విద్యార్థులతో కలిసి పోలీసుల నినాదాలతో కూడిన అవగాహన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఐ కర్నాటి ఇంద్రసేనారెడ్డి శ్రీనివాసులు మాట్లాడుతూ ఈ గాడ్జెట్స్‌లో ఉండే విష పదార్థాలు కలుషితం మైనప్పుడు మానవులలో మెదడు గుండె కాలేయం కిడ్నీ లు దెబ్బతీస్తాయన్నారు కావున ప్రతి ఒక్కరూ నివాసాలు దుకాణాల్లో పాడైన మొబైల్స్ టీవీలు బ్యాటరీలు ఎలక్ట్రానిక్ వ్యర్థాలను రీసైక్లింగ్ కేంద్రాలకు తరలించాలన్నారు. అనంతరం ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభం



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని గండిపాలెం బస్టాండ్ సెంటర్లో శనివారం జిఎంకే ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత కూలింగ్ మినరల్ వాటర్ చలివేంద్రాన్ని పంచాయతీ కార్యదర్శి ఆవుల వెంకటరమణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వేసవి దృష్ట్యా ప్రయాణికులు ప్రజల దాహార్తి కష్టాలను తీర్చేందుకు మండల పరిషత్ ఉపాధ్యక్షులు జిఎంకే ట్రస్ట్ అధినేత గుంటుపల్లి మాలకొండయ్య చౌదరి సహకారంతో ఈ చలివేంద్రాన్ని ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. ప్రతి ఏడాది వేసవిలో జిఎంకే ట్రస్ట్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభించడం అభినంది అభినందనీయమన్నారు. ప్రజలు ఈ చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు వెంకటేశ్వర్లు జానీ రమేష్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## జన్మదిన వేడుకలను జయప్రదం చేయండి

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి పంచాయతీ బస్టాండ్ సెంటర్లో ఆదివారం నిర్వహించే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను జయప్రదం చేయాలని మండల టిడిపి కన్వీనర్ చింతనబోయిన బయన్న శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాజీ ఎమ్మెల్యే ఖమ్మం విజయరామిరెడ్డి మాజీ జడ్పీ చైర్మన్ చంచల బాబు యాదవులు పాల్గొంటారు. కావున మండలంలోని టిడిపి బిజెపి జనసేన నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# పంచాయతీ ఆధ్వర్యంలో ఈ వేస్ట్ సేకరణ కార్యక్రమం

**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు పంచాయతీ ఈవో శివకుమార్ ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. పంచాయతీ సిబ్బందితో కలిసి తాసిల్దార్ కార్యాలయం మండల పరిషత్ కార్యాలయం సచివాలయాలు తిరిగి అక్కడున్న పాడైపోయి చెడిపోయి ఉన్న ఎలక్ట్రిక్ సామాగ్రిని సుమారు 20 కేజీల వరకు పోగుచేసుకుని వచ్చారు. ఇక్కడ పోగుచేసిన ఈ మెటీరియల్ మొత్తం ఉన్నతాధికారుల ఆదేశం మేరకు తరలిస్తామని శివకుమార్ తెలిపారు. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ఉంటూ వేస్ట్ ఎలక్ట్రిక్ మెటీరియల్ను రీసైక్లింగ్ సెంటర్‌కు తరలించి వాతావరణ కాలుష్యం లేకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఎలక్ట్రిక్ వస్తువులలో ఉన్న రసాయనికాలు గాలిలో కలిసి వాతావరణం కలుషితమై అనారోగ్యాలు కలిగే అవకాశం ఉంటుందని ఆయన అన్నారు. అందుచేతనే ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కే శ్రీనివాసరెడ్డి, కార్యాలయ సిబ్బంది, పంచాయితీ సిబ్బంది, జూనియర్ అసిస్టెంట్ జి శ్రీనివాసులు,



కంప్యూటర్ ఆపరేటర్ చంద్ర, ఇతర సిబ్బంది, జెడ్పిటిసి సభ్యులు గణపం బాలకృష్ణారెడ్డి, బిజెపి మండల అధ్యక్షులు డేగ మధు యాదవ్, జనసేన మండల అధ్యక్షులు బండారు సత్యనారాయణ, వార్డు సభ్యులు లక్ష్మీనారాయణ, ఐదు సచివాలయాల కార్యదర్శులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ఉదయగిరి నియోజకవర్గంలో అభివృద్ధి ప్రదాత జన్మదిన వేడుకలు

**● సీఎం చంద్రబాబు 75వ పుట్టినరోజు వేడుకలకు భారీ ఏర్పాట్లు**

**● రికార్డుపై మరో రికార్డ్ 75 అభివృద్ధి పనులను ఒకే రోజు ప్రారంభించనున్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్**

**జలదంకి, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం జాతీయ అధ్యక్షులు అభివృద్ధి ప్రదాత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ పుట్టినరోజు సందర్భంగా ఉదయగిరిలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆధ్వర్యంలో తెలుగు తమ్ముళ్లు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించుకునేందుకు భారీగా ఏర్పాట్లు చేసి సంసిద్ధమయ్యారు. వింజమూరు లోని తెలుగుదేశం ప్రధాన పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం యువత ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేసేందుకు యువత ఉత్సాహంగా ఉన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన పురస్కరించుకొని ఉదయగిరి నియోజకవర్గంలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ నాయకత్వంలో చేపట్టిన 75 అభివృద్ధి కార్యక్రమాలను ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించనున్నారు. జలదంకి,కలిగిరి, వింజమూరు, ఉదయగిరి, పట్టణాలలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జన్మదిన కేకును కట్ చేసి తెలుగు తమ్ముళ్ల ఆధ్వర్యంలో భారీ ఎత్తున శుభాకాంక్షలు తెలిపేందుకు ఏర్పాట్లను సిద్ధం చేశారు.

**ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పర్యటన వివరాలు :** జలదంకి మండలం జమ్మలపాలెంలో ఉదయం 8 గంటలకు అంగన్వాడి భవనం సిసి రోడ్లు గోకులం షెడ్లను ప్రారంభించనున్నారు. 9 గంటలకు జలదంకి ప్రజా పరిషత్ కార్యాలయంలో భవనం ప్రారంభం, కేక్ కటింగ్ జరుగును. అదేవిధంగా తర్వాత కమ్మ పాలెం హనుమకొండ పాలెం చిన్న కాక గ్రామాలలో పూర్తి చేసుకున్న సిసి రోడ్లు గోకులం షెడ్లను ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించనున్నారు. మధ్యాహ్నం 12 గంటలకు కలిగిరి మండలంలో భారీ కేక్ కటింగ్ జరుగును. అనంతరం వెలగపాడు పంచాయతీ లోని ఏపీ మోడల్ స్కూల్‌లో సీసీ రోడ్డు ప్రారంభం అక్కడనుండి కమ్మవారిపాలెం కొత్తూరు గ్రామాలలో నిర్మించిన సిసి రోడ్లు గోకులం షెడ్లను ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభిస్తారు. తర్వాత వింజమూరు పంచాయతీ పరిధిలోని పాతూరు గంగమెట్ట, పలు ప్రాంతాలలో సిసి రోడ్లను ప్రారంభిస్తారు. అనంతరం బీసీ కాలనీలో ముఖ్యమంత్రి చంద్రబాబు పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహిస్తారు. అదేవిధంగా వింజమూరు మండలం ఊటుకూరులో మట్టి నమూనా కార్డులను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేస్తారు. సాయంత్రం 6 గంటలకు ఉదయగిరి పట్టణంలోని బస్టాండ్ సెంటర్లో 75 కేజీల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు కేకును ఎమ్మెల్యే కాకర్ల సురేష్ చేతుల మీదుగా కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహిస్తారు. అనంతరం సీతారాంపురం మండలంలోని సోంపల్లి నందు ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పాల్గొననున్నారు.

# చెర్లోపాలెంలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర : డాక్టర్ కరుణాకర్



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ వైద్యశాల ఇనమడుగు వారు వైద్యశాల, చెర్లోపాలెం గ్రామం నందు శనివారం స్వచ్ఛ ఆంధ్ర.. స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కరుణాకర్ మాట్లాడుతూ.. ఎలక్ట్రానిక్ పరికరాల వ్యర్థాలను సరైనవిధానంలో డిస్పోజ్ చేయకపోతే కలిగే నష్టాలను, దాని ప్రభావాలు పర్యావరణం మీద, మనిషి ఆరోగ్యం మీద ఏలాంటి ప్రభావాలు చుపుతాయో వివరించారు. ముక్యంగా పర్యావరణం కలుషితమై జీవకోటి మనుగడకు ముప్పు ఏర్పడడమే కాదు మనుషులలో కాన్సర్ వచ్చె అవకాశాలు ఏక్కువగా ఉంటాయన్నారు అందుకొసమె ప్రభుత్వం ఈ విన్నుతనమైన స్వచ్ఛ ఆంధ్రను చేపట్టి ప్రజల్ని చైతన్య వంతుల్ని చేయడమే లక్ష్యంగా సాగుతుంది ఇంకా ఇందుకోసం ప్రభుత్వం చెపట్టె కార్యక్రమాలను, ఏలక్ట్రానిక్ వ్యర్థాలను డిస్పోజ్ చెయ్యాలో వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యులు, సిబ్బంది వెంకటెశ్వర్లు, జ్యోతి, అంగన్‌వాడి టీచర్స్ సూపర్ వైజర్ ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

# జాగ్రత్తలు పాటించి అగ్ని ప్రమాదాలను నివారించండి

**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వేసవిలో తగిన జాగ్రత్తలు వహించినట్లయితే అగ్ని ప్రమాదాలు నివారించవచ్చని అగ్నిమాపకేంద్రాధికారి ఎం.చంద్రమౌళి తెలిపారు అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా ఆరవ రోజు స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో కార్యక్రమాన్ని జరిపించారు. వైద్యశాలలో జరిగే అగ్ని ప్రమాదాలు తీసుకోవలసిన జాగ్రత్తలు నివారించాల్సిన పద్ధతులను డెమో ద్వారా చేసి చూపించారు. అలాగే షార్ట్ సర్క్యూట్ జరిగినప్పుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో తెలియజేశారు. అదేవిధంగా ఇరుగు గదుల్లో ప్రమాదాలు జరిగే స్పృహ కోల్పోయినప్పుడు ఎలాంటి చర్యలు తీసుకోవాలో ఏ విధంగా రక్షించాలో అవగాహన కల్పించారు. అదేవిధంగా ఆసుపత్రిలో అగ్ని ప్రమాదాలు జరగకుండా కొన్ని సూచనలు సలహాలు తెలియజేశారు. వేసవిలో సహజంగా అగ్ని ప్రమాదాలు జరుగుతుంటాయని వాటిని గమనించుకుంటూ తగిన జాగ్రత్తలు వహిస్తే



కొంతమేరకై నివారించుకునే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యశాల వైద్య బృందం అగ్నిమాపక సిబ్బంది రమేష్ గోపి తిరుపతి వెంకటేశ్వర్లు మాధవ తదితరులు ఉన్నారు.

# పొంగూరులో పోషన్ పక్వాడ కార్యక్రమం

**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మర్రిపాడు మండలంలోని డిసిపల్లి సెక్టార్ పరిధిలోని పొంగూరు గ్రామంలో ఉన్నటువంటి మెయిన్, ఎస్సి అంగన్వాడి కేంద్రంలో శనివారం పోషన్ పక్వాడ కార్యక్రమాలు



నిర్వహించారు. ఈ కార్యక్రమం ఐసిడిఎస్ అనంతసాగరం ప్రాజెక్ట్ సిడిపిఓ ఎం.పద్మావతి ఆదేశాల మేరకు నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి వర్కర్ సులోచన మాట్లాడుతూ.. గర్భిణీలు, బాలింతలు, చిన్న పిల్లలో పోషక ఆహార పదార్థాల గురించి అవగాహన కల్పించడమే పోషన్ పక్వాడ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని ఆమె తెలియజేశారు. గర్భిణీలు తక్కువ ఖర్చులో మనకు అందుబాటులో ఉన్న పోషక ఆహార పదార్థాలు తీసుకోవాలన్నారు. పాలు, గుడ్డు, ఆకు కూరలు లాంటి ఆహార పదార్థాలు ఎక్కువగా తీసుకోవడం వలన బిడ్డ ఆరోగ్యంగా ఉంటాడని, అలాగే గర్భిణీలకు రక్తహీనత లేకుండా ఆరోగ్యంగా ఉంటారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్ సులోచన ధనమ్మ, అంగన్వాడి ఆయా సుబ్బమ్మ, వెంకటమ్మ, చిన్నపిల్లలు తల్లులు బాలింతలు, గర్భిణి స్త్రీలు తదితరులు పాల్గొన్నారు.

# మహాహోమంను జయప్రదం చేయండి



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 75వ జన్మదిన వేడుకలను రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆదేశాలతో మర్రిపాడు బస్టాండ్ సెంటర్ నందు ఆదివారం ఘనంగా నిర్వహించడం జరుగుతుందని మండల టిడిపి కన్వీనర్ హారికట్ల జనార్ధన్ నాయుడు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. కావున ఉదయం 9గంటలకు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, మండల నాయకులు బిజెపి జనసేన పార్టీ నేతలు ప్రతి ఒక్కరూ తప్పక ఈ వేడుకల్లో పాల్గొనవలసిందిగా కోరారు. అనంతరం ఆత్మకూరులో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి నిర్వహించే 'మహా హోమం' కార్యక్రమంకి ప్రతీ ఒక్కరు మండలం నుండి అధిక సంఖ్యలో కదిలి వచ్చి జయప్రదం చేయాలని పేర్కొన్నారు.

# రేషన్ కార్డ్ దారులకు ఈకేవైసీ తప్పనిసరి



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మర్రిపాడు మండల పరిధిలోని రేషన్ కార్డుదారులు ఈకేవైసీ చేయించుకోవాలని మండల ఇన్చార్జి తహసిల్దార్ అనిల్‌కుమార్ యాదవ్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. అందుకు సంబంధించిన గడువు ఈనెల 23వ తేదీ వరకు ఉందని పేర్కొన్నారు. ఈకేవైసీ చేయించుకొని రేషన్ కార్డుదారుల జాబితాను సంబంధిత డీలర్ల వద్దకు చేర్చామన్నారు. కావున చౌక దుకాణాల వద్దకు వెళ్లి డీలర్లను కలిసి జాబితాలో ఉన్నటువంటి లబ్ధిదారులు ఈకేవైసీ చేయించుకోవాలన్నారు. ఒకవేళ సంబంధిత కుటుంబాలు గ్రామంలో లేకపోయినప్పటికీ వారి బంధువులు ఎవరైనా ఉంటే సమాచారం అందించి వెంటనే ఈకేవైసీ చేయించుకునేలా కృషి చేయాలని కోరారు. ఈకేవైసీ చేయించుకొని పక్షంలో రేషన్ సరుకులు నిలిపివేయబడతాయని తెలిపారు. కావున తప్పనిసరిగా రేషన్ కార్డుదారులందరూ ఈకేవైసీ చేయించుకోవాల్సిందిగా ఆయన కోరారు.

# జడ్పీలో స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

**నెల్లూరు టౌన్, మేజర్ న్యూస్ :** ప్రతి నెల మూడవ శనివారం కార్యక్రమంలో భాగంగా జిల్లా పరిషత్తు కార్యాలయం ప్రాంగ



ణంలో శనివారం జడ్పీ సీఈవో విద్యారమ, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ బి.వెంకటరమణచే ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో నెల్లూరు నగరం తోపాటు చుట్టుపక్క ప్రాంతంలో లభ్యమయ్యే ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ వ్యర్థాలైన టీవీ ఫ్రిడ్జ్ కంప్యూటర్ ల్యాప్టాప్ చార్జర్ సెల్ ఫోను ప్రింటర్లు కూలర్లు వాటర్ హీటర్లు బల్బులు స్కానర్లు ఎలక్ట్రానిక్ వ్యర్థాలను పర్యావరణ హితంగా శాస్త్రీయ పద్ధతులు నిర్వీర్యం చేయనున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ పరిపాలన అధికారి వి.కొండయ్య, ఉద్యోగులు లక్కాకుల పెంచలయ్య, ఎన్వి రవికుమార్, ఎస్.కె. ముజీబ్, కే.భీమ్ రెడ్డి జిల్లా పరిషత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అల్లిపురం డంపింగ్ యార్డ్‌ను పరిశీలించిన మంత్రి నారాయణ

## బయో మైనింగ్ యూనిట్‌ను ప్రారంభించిన మంత్రి

**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ శనివారం అల్లిపురం డంపింగ్ యార్డ్‌ను సందర్శించారు. జిగ్మా గ్లోబల్ ఎన్విరాన్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఏర్పాటు చేసిన బయో మైనింగ్ యూనిట్ ప్రక్రియ ద్వారా డంపింగ్ యార్డ్‌లో చెత్తను వేరు చేసే యంత్రాన్ని మంత్రి స్విచ్ నొక్కి ప్రారంభించారు. అనంతరం బయోమైనింగ్ యంత్రం పని విధానాన్ని మంత్రి పరిశీలించి యంత్రం పనితీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛ్ ఆంధ్ర కార్పొరేషన్ ఎండి అనిల్ కుమార్ రెడ్డి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ చైర్మన్ కృష్ణయ్య, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, నెల్లూరు నగర కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ డిప్యూటీ మేయర్, నగరపాలక సంస్థ ఇన్‌చార్జ్ కమిషనర్ వైఓ నందన్, హెల్త్ ఆఫీసర్ చైతన్య,




మాజీ జెడ్పిటిసి విజేత రెడ్డి, టిడిపి నగర్ ఇన్‌చార్జ్ మామిడాల మధు, ఇతర ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

# వైయస్ జగన్‌కి కృతజ్ఞతలు తెలిపిన మైనారిటీ నాయకులు



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** వక్ఫ్ బోర్డు బిల్లుని వ్యతిరేకిస్తూ ముస్లీం సమాజానికి అండగా నిలబడిన వై.ఎస్.ఆర్.సిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ మీడియా సమావేశం నెల్లూరు జిల్లా రూరల్ నియోజకవర్గ మైనారిటీ నాయకులు నిర్వహించారు. ఈ కార్యక్రమం నెల్లూరు రూరల్ నియోజకవర్గం చింతరెడ్డిపాళెంలోని ఆనం విజయకుమార్ రెడ్డి నివాసం నందు నెల్లూరు రూరల్ నియోజకవర్గ మైనారిటీ నాయకులు స్టేట్ మైనార్టీ అధికార ప్రతినిధి అబ్దుల్ సలీం, నెల్లూరు జిల్లా మైనారిటీ అధ్యక్షులు షేక్ సిద్దిక్ అధ్యక్షతన వక్ఫ్ సవరణ చట్టం వ్యతిరేకంగా పార్లమెంట్లో జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ సభ్యులు వక్ఫ్ బోర్డ్ బిల్లుకి వ్యతిరేకంగా ఓటు వేసి అదేవిధంగా భారత దేశ, ఆంధ్రప్రదేశ్, ముస్లీం సమాజానికి మొత్తానికి అండగా నిలబడుతూ మైనారిటీలకు మద్దత్తు ఇస్తూ సుప్రీంకోర్టులో వక్ఫ్ బోర్డు బిల్లుకి వ్యతిరేకంగా పిటిషన్ దాఖలు చేసిన సందర్భంగా.. వైయస్ జగన్ మోహన్ రెడ్డికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతూ నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో ఆనం విజయకుమార్ రెడ్డి నివాసం నందు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 29వ డివిజన్ కార్పొరేటర్ డాక్టర్ సత్తార్, మైనారిటీ నాయకులు మహమ్మద్ ఇక్బాల్, ఖాదర్ బాషా, రసూల్, జాకీర్, జుబేర్, ముజఫర్, జిలాని, అలిమ్, ఆరిఫ్, ఇలియాజ్, హమీద్, జమీర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత మెగా వైద్య శిబిరం

**వింజమూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని వింజమూరులో శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం ఎగ్జిక్యూటివ్ నెంబరు, జిల్లా వైస్ చైర్మన్ చేబ్రోలు వసంతరావు వింజమూరు మాజీ సొసైటీ చైర్మన్ జూపల్లి రాజారావు ఆధ్వర్యంలో ఈ వైద్య శిబిరం నిర్వహించారు. గుంటూరులోని శంకర కంటి వైద్యశాల వైద్య నిపుణులచే ఈ శిబిరాన్ని జరిపించి కంటి రోగులకు చికిత్సలు చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పేదలంటే పంచప్రాణాలుగా భావించిన మహోన్నత వ్యక్తిగా పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేసే నాయకునిగా ప్రజల హృదయాలను చూరగొన్న వ్యక్తిగా ఉన్న ఆయన జన్మదినోత్సవం జరుపుకోవడం మన అదృష్టం అన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని కోరుకుని ప్రతి గ్రామానికి సిద్ధి జలాన్ని అందించి ఆరోగ్య ప్రదాతగా




అర్థించినట్లయితే వెంటనే ఆదుకునే ఆర్తజన పాలకునిగా పేరు తెచ్చుకున్నారన్నారు. అలాంటి వ్యక్తి జన్మదిన సందర్భంగా కంటి రోగులకు చూపులు ప్రసాదించే కార్యక్రమాన్ని చేపట్టడం మన అందరి అదృష్టం అని ఆయన సేవలను కొనియాడారు. అనంతరం జన్మదిన కేకును కట్ చేసి అందరికీ పంచిపెట్టారు ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ చైర్మన్ కే.మాలకొండ రెడ్డి కమిటీ సభ్యులు వి.కృష్ణ కే.శ్రీనివాసులుగోసు మహేష్ యాదవ్ తదితరులు ఉన్నారు.

# జెఈఈ మెయిన్ ఫలితాలలో విశ్వసాయి విజయాలు




**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** క్రమశిక్షణ సీనియర్ అధ్యాపకులచే విద్యాబోధన పరిరక్షణ వల్లే తాము జెఈఈ మెయిన్ ఫలితాలలో విశ్వ సాయి జూనియర్ కళాశాలకి చెందిన 57 మందికి పైగా విద్యార్థిని విద్యార్థులు జాతీయస్థాయిలో ఎన్నికయ్యారని, జేఈఈ అడ్వాన్సడ్ పరీక్షలకు అర్హత సాధించాలని ఆ కళాశాల చైర్మన్ డాక్టర్ ఎన్. సత్యనారాయణ మాగుంట లేఔట్‌లోని విశ్వసాయి కళాశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో శనివారం తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పి.రామ్ రిత్విక్ జాతీయస్థాయిలో 208వ, ఎం.శ్రావణ్ కుమార్‌రెడ్డి 365వ జాతీయస్థాయిలో ర్యాంకులు సాధించారని ఆయన తెలియజేశారు. అదేవిధంగా మరో తొమ్మిది మంది విద్యార్థులు 90శాతం కంటే ఎక్కువ పర్సంటేజ్ సాధించారని, వీరందరూ మే 18న జరగబోవు జెఈఈ అడ్వాన్స్డ్ పరీక్షల్లో కూడా చక్కని ప్రతిభను కనుపరుస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం ర్యాంకులు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు పుష్పగుచ్చాలతో అభినందించి మిఠాయిలు పంచిపెట్టారు. కళాశాల వైస్ చైర్మన్ కృష్ణమోహన్ మాట్లాడుతూ.. విద్యార్థినీ విద్యార్థుల కృషి, అధ్యాపకుల పర్యవేక్షణ ఈ విజయాలకు కారణమని, ఈ విజయానికి కారణమైన అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందిని ఈ సందర్భంగా ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో విశ్వ సాయి కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# పంచాయతీలో పగలే వెన్నెలాయే..



**సైదాపురం, మేజర్‌న్యూస్ :** మండలంలోని పాలురు రాజుపాలెం పంచాయతీ పరిధిలో సచివాలయం దగ్గర పట్టపగలే పంచాయతీ వీధి స్తంభాలకు దీపాలు వెలుగుతున్న దృశ్యం. పాలూరు రాజుపాలెం గ్రామ పంచాయతీ సిబ్బంది పర్యవేక్షణ లోపంతో, వీధి దీపాలు రాత్రింబవళ్ళు వెలుగుతూనే ఉన్నాయి. దీనివల్ల విద్యుత్ వృధాగా ఖర్చు అవుతుందని గ్రామ ప్రజల ఆవేదన దీనికి కారణం గ్రామ పంచాయతీ సిబ్బంది పర్యవేక్షణ లోపమా లేక విద్యుత్ అధికారుల నిర్లక్ష్యమా దీనికి కారణం. వీధి దీపాలను సమయానికి తగ్గట్టుగా ఆన్/ఆఫ్ చేయాలని, గ్రామ పంచాయతీ సిబ్బంది పర్యవేక్షణను మెరుగుపరచాలని ప్రజలు కోరుతున్నారు.

# ప్రజల మనసు గెలిచిన నాయకుడు వేమిరెడ్డి

- ఘనంగా ఎంపీ వేమిరెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించిన
- సోమవరప్పాడు సర్పంచ్ చేవూరు సులోచన



**జలదంకి, మేజర్‌న్యూస్ :** ప్రజల మనసు గెలుచుకున్న నాయకుడు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అని సోమవరప్పాడు సర్పంచ్ చేవూరు సులోచన తెలిపారు. శనివారం సోమవరప్పాడు గ్రామంలో విపిఆర్ అమృత ధార వాటర్ ప్లాంట్‌లో నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. భవిషత్తులో ఆయన ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. జిల్లా ప్రజలకు వీపీఆర్ ట్రస్టు ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేసిన వ్యక్తి, జిల్లా నలుమూలలకు వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసి ప్రజల దాహాన్ని తీర్చిన వ్యక్తి, నిరుద్యోగులకు ఉద్యోగాలు అందజేస్తున్న వ్యక్తి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలిపారు.

# రైల్వే ఉన్నతాధికారుల సహకారంతో రోడ్డు నిర్మాణం



**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మండలం బిట్రగుంట రైల్వే స్టేషన్ నుండి కొత్తూరుకు వెళ్ళు మార్గం గుంతలతో నరకయాతన అనుభవించారు ప్రజలు. బిట్రగుంట రైల్వే ఐఓ డబ్ల్యు రాజేష్‌కు స్థానికులు సమస్యలు వివరించగా స్పందించిన ఐఓ డబ్ల్యు రాజేష్ ప్రజలు రైల్వే ఉద్యోగస్తులు పడుతున్న సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుపోగా అధికారులు సానుకూలంగా స్పందించి రోడ్డు నిర్మాణానికి అనుమతులను మంజూరు చేశారు. గత 20 సంవత్సరాలుగా అద్వానంగా ఉన్న రోడ్డు మార్గం పూర్తి చేసినందుకు ఐఓడబ్ల్యు అధికారి రాజేష్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా స్థానికులు కలిసి ఆయనను సన్మానించారు. ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ.. రోడ్డు నిర్మాణానికి సహకరించిన ప్రతి ఒక్క రైల్వే ఉన్నతాధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# పండగలా వీపీఆర్ జన్మదిన వేడుకలు



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని టిడిపి నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. నగరంలోని పలు ప్రాంతాల్లో అన్నదాన కార్యక్రమాలతో పాటు వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించిన ఆయన.. వేమిరెడ్డిపై తన అభిమానాన్ని చాటుకున్నారు. తొగా మూలాపేట అలంకార్ సెంటర్లో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసిన కేతంరెడ్డి వినోద్ రెడ్డి అక్కడే అన్నదాన కార్యక్రమం చేపట్టారు. అనంతరం వీఆర్సీ సెంటర్లో మైనార్టీ నాయకులతో కలిసి స్థానికులకు అన్నదానం చేశారు. వీఎస్‌సి సెంటర్ అనంతరం నర్తకి సెంటర్ చేరుకున్న కేతంరెడ్డి వినోద్ రెడ్డి, ఇతర నాయకులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని స్థానికులకు స్వయంగా భోజనం వడ్డించారు. అనంతరం బాలాజీ నగర్ పూలేబొమ్మ సమీపంలో భారీస్థాయిలో అన్నదాన కార్యక్రమం నిర్వహించిన వినోద్ రెడ్డి.. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిపై తన అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. భారీ కేకు కట్ చేసి స్థానికులకు అంంచారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ.. జిల్లావ్యాప్తంగా పుట్టినరోజు వేడుకలు జరుగుతున్నాయన్నారు. వేలా మంకి అన్నదానం చేయడం సంతోషాన్ని ఇచ్చిందని, ఎంపీ వేమిరెడ్డి నూరేళ్లు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు. ప్రజలకు మరిన్ని సేవలు అంంచాలని ఆశించారు. ఈ కార్యక్రమంలో భాగస్వాములైన నుడా మాజీ చైర్మన్ ముక్కాల ద్వారకానాథ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. జిల్లాలో అనేక మంది రాజకీయ నాయకులున్నారని, నిస్వార్ధంగా సేవ చేసే నాయకుడు మాత్రం వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అని అన్నారు. జిల్లావ్యాప్తంగా 160 వాటర్ ప్లాంట్లు, పేద విద్యార్థుల కోసం ఉచితంగా వీపీఆర్ విద్య, క్యాన్సర్ స్క్రీనింగ్ బస్సు వంటి అనేక ప్రజాసేవ కార్యక్రమాలు నిర్వహిస్తూ జిల్లా ప్రజలకు అండగా నిచారన్నారు. జిల్లాలో వ్యాంగులకు అండగా నిలిచేందుకు 40 వేల రూపాయలు విలువ చేసే ట్రై సైకిల్స్ అందిస్తూ వారికి భరోసా ఇచ్చారన్నారు. పోలీసు వ్యవస్థకు కూడా సొంత నిధులతో వెహికల్స్ అంంచిన ఘనత ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి దక్కిందన్నారు. మహోన్నతమైన వ్యక్తి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అని, కులమతాలకు అతీతంగా సేవ చేసే ఏకైక వ్యక్తి మన ఎంపీ అన్నారు. కార్యక్రమంలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికి ఆయన పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. నుడా మాజీ చైర్మన్ ముక్కాల ద్వారకానాథ్ మాట్లాడుతూ.. దైవ సమానులు అయిన వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి జన్మదినం పురస్కరించుకొని ఒక పండుగ వాతావరణంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం గొప్ప విషయమన్నారు. వీపీఆర్ అంటే సేవకు ప్రతిరూపం అన్నారు. దేశం మొత్తం వెతికినా కూడా ఇలాంటి గొప్ప వ్యక్తి ఉండరని కొనియాడారు. రాజకీయాల్లోకి రాకముందే సేవా కార్యక్రమాలు చేసిన ఆయన.. రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత మరింత ఉధృతం చేశారన్నారు. అలాంటి గొప్ప వ్యక్తి కాబట్టి ఈరోజు ఇన్ని వేల మంది ఆయన జన్మదిన వేడుకలను పండగలా చేసుకుంటున్నారన్నారు. ఆ దేవుని ఆశీస్సులు ఎంపీ వేమిరెడ్డిపై ఎల్లప్పుడూ ఉండాలని ఆయన మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఉడాలి సూర్యనారాయణ, పోలీస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ప్రసాద్ రావు, సిద్దు సుబ్బారెడ్డి, శిరీష రెడ్డి, సునంద, కుసుమ, ఝాన్సీ, శ్రీకాంత్, ఫజల్, జాఫర్ ముజ్జు, ముజాఫర్, అంచెల సారథి, భార్గవ్, కనకేశ్వరరావు, హేమంత్, తిరుమల, సాయి, కుక్కా ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పాఠశాల వార్షికోత్సవ వేడుకలు



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని బీజంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం పాఠశాల వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వార్షికోత్సవ వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంఈఓ-2 తోట శ్రీనివాసులు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో విద్యతోపాటు క్రమశిక్షణకు ప్రాధాన్యత కల్పించడం జరుగుతుందన్నారు. ప్రధానోపాధ్యాయులు షేక్ నాయబ్ బాధ్యతలు చేపట్టినప్పటి నుండి పాఠశాల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తారన్నారు. అందులో భాగంగానే పాఠశాల ప్రహరీ కూడా శుద్ధి జల కేంద్రము సభ వేదిక నిర్మాణం చేపట్టారన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా వార్షికోత్సవ వేడుకలను నిర్వహించడం ఎంతో అభినందనీయమని కొనియాడారు. అనంతరం స్కూల్ కాంప్లెక్స్ నిధులతో పాఠశాల సముదాయ పరిధిలోని అన్ని పాఠశాలలకు ఆటసామాగ్రి ఫస్ట్ ఎయిడ్ కిట్లు ట్రంకు పెట్టెలు అందజేశారు అనంతరం ఎంఈఓతోపాటు ప్రధానోపాధ్యాయిని గ్రామస్తులు ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్కు రమణమ్మ విశ్రాంత ఎంఈఓ గానుగ పెంట ఓబుల్ రెడ్డి ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# జూనియర్ కళాశాల విద్యార్థులకు మేయర్ అభినందన



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** ఇంటర్మీడియట్ 2025 పరీక్ష ఫలితాల్లో మునిసిపల్ జూనియర్ కళాశాల నెల్లూరు విద్యార్థులు ఉన్నత ప్రతిభను ప్రదర్శించారని నగర పాలక సంస్థ మేయర్ స్రవంతిజయవర్ధన్ విద్యార్థులను అభినందించారు. నగర పాలక సంస్థ కార్యాలయంలోని మేయర్ ఛాంబర్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులు మేయర్‌ను శనివారం కలుసుకున్నారు. సీనియర్ ఇంటర్ ఎంపీసీ విభాగంలో 1000 మార్కులకు గాను సుహార్తి 974 మార్కులు, హేమంత్ 964 మార్కులు, షమ్మతమ్మీ 950 మార్కులు సాధించగా, సీనియర్ ఇంటర్ బైపీసీ విభాగంలో రమ్య 978, సౌమ్య 946, కల్పన 933 మార్కులు సాధించారని తెలిపారు. జూనియర్ ఇంటర్ విభాగంలో 470కు గాను అర్షియా 458 మార్కులు, జయాశ్రీ 453 మార్కులు, హసీద్ 450 మార్కులు, ఈశ్వర్ 446 మార్కులు సాధించి కార్పొరేట్ కళాశాలలకు దీటుగా నిలిచారని మేయర్ అభినందించారు. కార్పొరేట్ కళాశాలల మాదిరిగా మార్కులు సాధించి ఆదర్శంగా నిలిచారని, ఎటువంటి ఫీజులు లేకుండా ఉచితంగా ఇంటర్మీడియట్ విద్యను అందిస్తున్న మునిసిపల్ జూనియర్ కళాశాలలో తమ పిల్లలను చేర్పించి ఉచితంగా విద్యను అభ్యసించవలసిందిగా తల్లిదండ్రులకు మేయర్ తెలియజేశారు. సాధారణ విద్యార్థులతో అసాధారణ ఫలితాలను సాధించి మునిసిపల్ జూనియర్ కళాశాల అభివృద్ధికి పాటుపడుతున్న లెక్చరర్స్‌ను ఈ సందర్భంగా మేయర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్, లెక్చరర్లు, తల్లి దండ్రులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## వేదగిరి పై స్వచ్చాంధ్ర - స్వచ్ఛ దివస్



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండలం నరసింహకొండ పై వేంచేసియున్న శ్రీ వేదగిరి లక్ష్మి నరసింహస్వామి వారి దేవస్థానం నందు 3వ శనివారం స్వచ్చాంధ్ర - స్వచ్ఛ దివస్ సందర్భంగా దేవాలయ ప్రాంగణ పరిసరాలు, ఏడు కోనేర్ల వద్ద, ఉద్యానవనం వద్ద ఉన్న గెస్ట్ హౌస్ తదితర ప్రాంతాలను కార్యనిర్వహణాధికారి వేమూరి గోపి దేవాలయ కార్మిక సిబ్బందితో కలిసి శుభ్రపరిచారు. పై కార్యక్రమంలో దేవదాయ శాఖ డీఈ శ్రీనివాసులు, ఏఈ మురళీ, స్థపతి సురేంద్ర, దేవాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వీఎస్‌యూలో ఎంబీఏ విద్యార్థులకు క్యాంపస్ డ్రైవ్



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** కాకుటూరులోని విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం ప్రాంగణంలో, ప్లేస్‌మెంట్ సెల్ ఆధ్వర్యంలో ఎంబీఏ విద్యార్థుల కోసం క్యాంపస్ డ్రైవ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సంస్థ రిలయన్స్ రిటైల్ లిమిటెడ్ తరఫున ప్రతినిధులు పాల్గొని, ఇంటర్వ్యూలు నిర్వహించారు.మొత్తం 25 మంది విద్యార్థులు ఈ క్యాంపస్ డ్రైవ్‌లో పాల్గొనగా, వారిలో 10 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులు త్వరలోనే డిపార్ట్‌మెంట్ స్టోర్ మేనేజర్ హోదాలో సంస్థలో చేరనున్నారు.ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ ప్రిన్సిపాల్ ఆచార్య సి.హెచ్. విజయ మాట్లాడుతూ.. 'మా విద్యార్థులకు నైపుణ్యాల తోపాటు ఉద్యోగ అవకాశాలు కల్పించడం విశ్వవిద్యాలయం ప్రధాన లక్ష్యం. ఈ విజయంతో మరిన్ని అవకాశాలను కల్పించే దిశగా కృషి చేస్తాం" అని తెలిపారు. అలాగే క్యాంపస్ డ్రైవ్ విజయవంతంగా నిర్వహించడంలో కీలక పాత్ర పోషించిన ప్లేస్‌మెంట్ సెల్ అధికారిణి డాక్టర్ జి.సాయి శ్రవంతికి అభినందనలు తెలిపారు. ఈ అవకాశాన్ని కల్పించిన సంస్థకు, ప్లేస్‌మెంట్ సెల్‌కు విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

## గౌతు లచ్చన్నకు ఘన నివాళులు అర్పించిన టీడీపీ

**కావలి, మేజర్‌న్యూస్ :** స్వాతంత్ర్య సమరయోధుడు, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, సర్దార్ గౌతు లచ్చన్న 20వ వర్ధంతిని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి ఆదేశాల మేరకు కావలి తెలుగుదేశం పార్టీ నాయకులు శనివారం ఘనంగా నిర్వహించారు. కావలి పట్టణం మాగుంట పార్వతమ్మ రోడ్డుపై గల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. గౌతు లచ్చన్న అనుక్షణం పేద, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషిచేసారని, బీసీల అభివృద్ధి కోసం తహ తహలాడే అటువంటి నాయకులను ఎల్లప్పుడూ స్మరించుకోవాలన్నారు. గౌతు లచ్చన్న వంటి గొప్పనేతను స్మరించుకునే అవకాశం రావడం గర్వకారణమన్నారు. ఆయన కుటుంబం తర తరాలుగా ప్రజాజీవితంలో కొనసాగుతుండటం, పేదలకు గొప్ప కార్యక్రమాలు చేయడం పట్ల కొనియాడారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకుని వెళ్లడానికి కృషిచేస్తామన్నారు. కార్మిక, రైతు ఉద్యమాల్లో గౌతు లచ్చన్న కీలక పాత్ర పోషించారని కార్మికులకు అండగా నిలబడ్డారన్నారు. ఆయన స్ఫూర్తితో ముందుకు సాగుతామన్నారు. ఈ కార్యక్రమంలో కావలి టిడిపి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, కావలి రూరల్ మండలం అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి ఉప్పాల వెంకట్రావు, పట్టణ మహిళ అధ్యక్షురాలు అర్షియా బేగం, నాయుడు రాం ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం

**ఇందుకూరుపేట, మేజర్‌న్యూస్ :** ఇందుకూరుపేట మండలంలో ఇందుకూరుపేట గ్రామపంచాయతీ నందు మూడో శనివారం నిర్వహించే స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి, పంచాయితీసిబ్బంది తోపాటుగా గర్ల్స్ హై స్కూల్ పిల్లలు తో కలిపి ఎంపీడీవో, ఎస్ఐ, ఏపీఎం, డిప్యూటీ ఎంపీడీవో అందరూ పాల్గొని ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేసి ఈ వేస్ట్‌ను కలెక్ట్ చేశారు.

## స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమం

**కావలి, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛ్ ఆంధ్ర- స్వర్ణాంధ్రలో భాగంగా శనివారం కావలి మున్సిపల్ కమిషనర్ జి.శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని తన సిబ్బందితో కలిసి నిర్వహించారు. మొదటిగా మున్సిపల్ కార్యాలయం ఆవరణ నుండి తను సిబ్బందితో ర్యాలీగా బయలుదేరి మేళ తాళాలతో ప్రచారం చేసుకుంటూ స్థానిక ఉదయగిరి బ్రిడ్జి సెంటర్లో స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ గురించి వివరించి, అనంతరం సిబ్బంది చేత ప్రమాణ కార్యక్రమాన్ని నిర్వహించారు. వ్యాపారస్తులు గృహ యజమానులు ఈ స్వచ్ఛంద స్వర్ణాంధ్ర ప్రదేశ్ కార్యక్రమాన్ని తప్పకుండా పాటించాలని, ఎలక్ట్రానిక్ పరి కరాలనే వాడాలని తద్వారా ప్రజలు తమ ఆరోగ్యం విషయంలో జాగ్రత్త తీసుకోవాలన్న రాబోవుతరానికి మనం ఈ వాతావరణ కలుషితం ఏ విధంగా మారి ఈ వ్యర్థాల వలన ప్రజలు ఏ విధంగా అనారోగ్యాన్ని గురవుతున్నారో, వాటి గురించి వివరించారు.